

# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com

18 వ వసంతంలోకి


మెదక్


సంగారెడ్డి


సిద్దిపేట

గురువారం 9 జనవరి 2025


## గురుకులాల్లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ కోటాలో 60,000 సీట్లకు

ప్రవేశ పరీక్ష కోసం దరఖాస్తుల ఆహ్వానం : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మిగతా 5లో

## నూతన రిజర్వాయర్లతో ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు : ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

- జలమండలి అధికారులతో సమీక్ష సమావేశం
- జనవరి 20వ తేదీ లోపు నూతన రిజర్వాయర్ల ద్వారా నీటి పంపిణీ ప్రారంభం..
- శరవేగంగా పెండింగ్ పనులు పూర్తి చేయండి..
- వచ్చే వేసవికి అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేయండి..
- తెల్లాపూర్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పరిధిలో నీటి ఎద్దడి నివారణకు ప్రణాళిక



మిగతా 8లో

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

- స్వయం సహాయక సంఘాల ద్వారా 1000 మెగావాట్ల సోలార్ ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటు..
- త్వరలో టెండర్లు ఖరారు చేస్తాం : రాష్ట్ర ఉప. ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క




మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం స్వయం సహాయక సంఘాల ద్వారా 1000 మెగావాట్ల సోలార్ ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటు..త్వరలో టెండర్లు ఖరారు చేస్తామని రాష్ట్ర ఉప. ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటు ప్రగతిపై బుధవారం ప్రజాభవన్ నుండి రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీనాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, దేవాదాయ, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ, ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి, పంచాయతి రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల కార్యదర్శి లోకేష్ కుమార్, సెర్ఫ్ సీఈవో దివ్య దేవరాజన్, ట్రాన్స్కో సీఎం డి కృష్ణ భాస్కర్,



మిగతా 5లో

# దివ్యాంగులకు ఉపాధి కల్పించడమే జాబ్ మేళా లక్ష్యం

## : కలెక్టర్ క్రాంతి వల్లూరు

✦ దివ్యాంగుల జాబ్ మేళా ను ప్రారంభించిన కలెక్టర్







మిగతా 4లో

# మత్తు పదార్థాలపై కళాకారులచే అవగాహన

రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలో బుధవారం మెదక్ జిల్లా కలెక్టర్,జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి ఆదేశాల మేరకు గ్రామంలో మత్తు పదార్థాలు, రోడ్డు భద్రతా నియమాలపై ప్రజలకు కళాబృందం చే పాటల ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామాలలో యువకులు గంజాయి మత్తు పదార్థాలకు చెడు వ్యసనాలకు అలవాటు పడుతున్నారని అట్టి వాటికి దూరంగా ఉండాలని సారథి కళాకారులచే పాటల ద్వారా గ్రామస్తులకు అవగాహన కల్పించామన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ పొందిన వారికి వాహనాలను అందించాలని డ్రైవింగ్ లైసెన్స్ లేని యువకులకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసు నమోదు చేశారని. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సారథి కళాకారులుయెల్ల సిద్ధులు,కారంగుల మాధవి, శివోల్ల కృష్ణ,బిట్ల ఎల్లయ్య,సందుర్ల శేఖర్,జింక



దేవదాస్,టెక్మాల్ విజయ లక్ష్మి,ఆస.రామారావు,కమ్మరీ నరసయ్య,తుమ్మల ఎల్లయ్యబండారు నర్సయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పలకరించిన కంఠా రెడ్డి తిరుపతిరెడ్డి

రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామానికి చెందిన జర్నలిస్ట్ పాతూరి నర్సింలు, ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మెదక్ నియోజకవర్గ ఇన్చార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి,హాజరై బుధవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే రాంపూర్ లో గ్రామానికి చెందిన చేవూరి చంద్రయ్య, సౌడ బాల్ రాజ్,లు ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సౌడ బాలరాజు,కు ఇద్దరు కుమార్తెలు కాగా వారి కుటుంబానికి 10 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందించారు. మనుముందు వారి పై చదువులకు ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్లు అందే కొండల్ రెడ్డి,బాపురెడ్డి,మాజీ ఎంపిటిసి బాల్రెడ్డి,చింతల స్వామి, కోషన్ మెంబర్ గౌస్, చల్మేటి నాగరాజు,సంగు స్వామి,బాల్ రెడ్డి,రాములు గౌడ్,రంజిత్ గౌడ్,ఆకుల మహేష్,మావురం



రాజు,ప్రతాప్,నగేష్,మాధవరెడ్డి,నరేందర్,దుబ్బ రాజా గౌడ్,యాద గిరి, తదితరులు పాల్గొన్నారు.

## రౌడీల్లా రెచ్చిపోతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు : బిజెపి మండల పార్టీ అధ్యక్షులు దేవరాజు

మిరుదొడ్డి,మేజర్ న్యూస్: నిరసన పేరుతో భారతీయ జనతా పార్టీ కార్యాలయం పై కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ నెల 7 నాడు రాళ్లతో దాడి చేసి కార్యకర్తలను గాయ పరచడాన్ని తీవ్రంగా ఖండిస్తు బుధవారం రోజున మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు ఏలుముల దేవరాజు మాట్లాడుతూ అధికారంలో ఉన్నామనే తల బిరుసుతో ఇలాంటి చిల్లర వేషాలు వేస్తే భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరనీ అన్నారు.. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే చేతకాని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవస్థలను అడ్డుపెట్టుకొని గుండాల మాదిరిగా వ్యవహరిస్తే తరిమి తరిమి కొడతామని హెచ్చరించారు. సంఘ విద్రోహ శక్తులతో పోరాడి నిలిచిన చరిత్ర భారతీయ జనతా పార్టీ కార్యకర్తల ముందు ఈ పిచ్చి వేషాలు పనిచేయవన్నారు. పోలీస్ వ్యవస్థ అధికార పార్టీకి కొమ్ము కాయకుండా బిజెపి కార్యాలయం పై దాడి చేసిన ప్రతి ఒక్కరిని కఠినంగా శిక్షించకుంటే జరిగే పరిణామాలకు బాధ్యత వహించవలసి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు



మద్దెల రోశయ్య , జిల్లా ప్రధాన కార్యదర్శి కానుగంటి శ్రీనివాస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అమర్ నాయకులు స్వామి,సదానంద రెడ్డి, కరుణాకర్, నారాయణ రెడ్డి ,రమేష్,సురేష్, చంద్ర కుమార్,భాను, కుమార్,లింగం, కనకారాజు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలిగా అవుసుల భవాని



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలిగా పెద్ద శంకరంపేట కు చెందిన అవుసుల భవాని మీ అమ్మకం అయినట్లు ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ నాయకురాలు అల్కలాంబ.. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మొగిలి సునీతరావులు నియామక పత్రాన్ని మెయిల్ ద్వారా అందజేశారు.. తనపై నమ్మకం ఉంచి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా నియమించినందుకు రాష్ట్ర మహిళ కాంగ్రెస్ పార్టీ నాయకులకు.. జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్.. నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి తదితరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు. హైదరాబాదులో మెదక్ ఉమ్మడి జిల్లా ప్రణాళికా సంఘం మాజీ సభ్యులు నగేష్ సెట్ కార్ ను శాలువాలు పూలమాలలతో అవుసుల భవాని సన్మానించారు.. కాగా మండల కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ అధ్యక్షులు రాజేష్ కుమార్ .. నాయకులు జనార్ధన్.. గంగారెడ్డి.. నరసింహ చారి సత్యం.. హరికిషన్.. సంగమేశ్వర్.. తదితరులు శుభాకాంక్షలు తెలియ జేశారు.

## కీర్తన గోల్డ్ లోన్స్ ప్రారంభించిన మున్సిపల్ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్



తూప్రాన్ మున్సిపల్ పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఎదురుగా కీర్తన గోల్డ్ లోన్స్ ప్రారంభించిన మున్సిపల్ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూప్రాన్ పట్టణంలో కీర్తన గోల్డ్ లోన్స్ పట్టణ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజల అవసరాల కోసం తక్కువ వడ్డీకి రుణం ఇవ్వడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు, మున్సిపల్ పట్టణ అధ్యక్షులు పల్లెర్ల రవీందర్ గుప్తా, 9 వార్డ్ కౌన్సిలర్. బాణాపురం రాజు, కీర్తన గోల్డ్ లోన్స్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కేంద్ర వైద్య బృందం




కుకునూరుపల్లి, మేజర్ న్యూస్ : కేంద్ర వైద్య బృంద కుకునూరుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం సందర్శించింది. పది రాష్ట్రాలకు చెందిన 9 మంది డాక్టర్లు మరియు కమిషనర్ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర లో ఎన్ .సి .డి ప్రోగ్రాం మరియు రోగులకు అందిస్తున్న సేవలను ఇతర కార్యక్రమాలను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు కేంద్ర వైద్య బృందానికి ఆరోగ్య కేంద్రం పరిధిలో చేపడుతున్న కార్యక్రమాలను, షుగర్ ,బిపి రోగులపట్ల తీసుకుంటున్న చర్యలను వారికి వివరించారు. తమ తమ రాష్ట్రాలలో ఎన్. సి .డి ప్రోగ్రాం మరియు ఇతర కార్యక్రమాలను అమలు చేయడానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వైద్య బృందం సందర్శించింది. ఈ కార్యక్రమంలో వైద్యురాలు అఖిల, ఎంపీ. హెచ్. ఇ. ఒ ప్రేమ్ చందర్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత వైద్య శిబిరం




మద్దూరు/మేజర్ న్యూస్ : మద్దూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్రీయ బాల స్వచ్ఛంద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట (ఆర్.బి.ఎస్.కె) వైద్య బృందం వారు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి విద్యార్థిని విద్యార్థులకు రక్త పరీక్షలు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి శ్రీనివాస్ లు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు మంచి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని రక్తహీనత లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి సీజనల్ వ్యాధులకు దూరంగా ఉంటూ తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మద్దూర్ లో సామాజిక తనిఖీ
### ప్రజావేదిక సమావేశం

మద్దూర్/మేజర్ న్యూస్ : నేడు మద్దూర్ మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో సామాజిక తనిఖీ ప్రజా వేదిక సమావేశం నిర్వహించనున్నట్లు ఈసి పరశురాములు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో సామాజిక తనిఖీ బృందం 1-4-2023 నుండి 31-3-2024 వరకు ఉపాధి హామీ పథకంలో జరిగిన అన్ని పనులపై 16వ విడత సామాజిక తనిఖీ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సామాజిక తనిఖీ సంబంధించిన అంశాలపై 9-1-2025 రోజున ఉదయం 10 గంటలకు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సామాజిక తనిఖీ ప్రజా వేదిక సమావేశం నిర్వహించడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు అధికారులు మండల ప్రజలు సకాలంలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.



# నిరుద్యోగుల ఉద్యోగాలకై కృషి చేస్తాను - పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి బిఎన్ రావు

హుస్నాబాద్, మేజర్ న్యూస్ : నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించడంలో కృషి చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి బిఎన్ రావు అన్నారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో ఉన్న మూడు రంగాలలో అత్యధికంగా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న సేవల రంగంపై బడ్జెట్ లో అధిక నిధులు కేటాయించాల్సి ఉందన్నారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వాలు శ్రద్ధ చూపటం లేదన్నారు. ప్రధానంగా విద్య రంగంలో లోపం ఉందని, విద్యార్థులను ఉద్యోగాలకు సిద్ధం చేసే సిలబస్ లేదన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసి, విద్య వైద్య రంగాల పై శ్రద్ధ చూపితే నిరుద్యోగ సమస్యను పరిష్కరించవచ్చన్నారు. నిరుద్యోగులు, పట్టభద్రుల సమస్యలను పరిష్కరించడంలో తనవంతుగా కృషి చేస్తానని



వివరించారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను నిరుద్యోగులు, పట్టభద్రులు గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో విశ్రాంత ఉద్యోగి వీర సోమయ్య, అడ్వకేట్ మురళీమోహన్, తదితరులు ఉన్నారు.

# అంబరాన్నంటిన ఆర్పిఎల్ సంబరాలు

**- మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి చేతుల మీదుగా జెర్సీ ఆవిష్కరణ**

**- సీఐ వెంకటరాజా గౌడ్ చేతుల మీదుగా పోటీలు ప్రారంభం**

రామాయంపేట మేజర్ న్యూస్ : ప్రతి సంవత్సరం అట్టహాసంగా జరిగే రామాయంపేట ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీల ప్రారంభోత్సవ సంబరాలు అంబరాన్ని అంటాయి. జొన్నల బాలు స్పాన్సర్ చేస్తున్న ఈ పోటీలు మంగళవారం రాత్రి సిద్దిపేట చౌరస్తాలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు చేతుల మీదుగా జెర్సీ, కప్పును ఆవిష్కరించారు. ప్రత్యేక విద్యుత్ దీపాల వెలుగులో, బాణాసంచా శబ్దాల మధ్య కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ కళాశాల మైదానం అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఘనంగా క్రీడా పోటీలు నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. బుధవారం రామాయంపేట సిఐ వెంకటరాజా గౌడ్ చేతుల మీదుగా అర్పిల్ క్రీడా పోటీలు ప్రారంభించారు. స్నేహపూర్వక వాతావరణం



లో ఆటలు ఆడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి చౌదరి సుప్రభాత రావు, నిర్వాహకులు బసన్నపల్లి మల్లేశం, ఉమా మహేష్, ఆర్కే మల్లేశం, సుభాష్ రాథోడ్, సంతోష్, ఆర్పిఎల్ టీంల ఓనర్స్ పుట్టి రాజు, రాంకీ, రాజేష్, విక్కీ, డాక్టర్ సతీష్, సృజన్, జమ్మూ, దోమకొండ శ్రీను, అలీం, ఏలీయా, సందీప్ రెడ్డి, సుజిత్ రెడ్డి, రోహిత్ రెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు

## బీజేపీ ఆఫీస్ పై కాంగ్రెస్ గుండాల దాడి హేతుబద్ధమైన చర్య

**- కుకునూరు పల్లి మండల బిజెపి అధ్యక్షుడు అనుముల సంపత్ రెడ్డి**



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్ : బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం హేతుబద్ధమైన చర్య అని బీజేపీ కుకునూరుపల్లి మండల అధ్యక్షులు అనుముల సంపత్ రెడ్డి మండి పడ్డారు. కుకునూరు పల్లి మండల కేంద్రంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రోజు రోజుకు కాంగ్రెస్ నాయకుల ఆగడాలు మితి మీరిపోతున్నాయని ధ్వజమెత్తారు. బీజేపీ పార్టీ ప్రధాన కార్యాలయంపై దాడి చేయడానికి సాహసం చేశారంటే కాంగ్రెస్ ఎంతకు బరి తెగించిందో అర్థమవుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేక రోజుకో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిఎం రేవంత్ రెడ్డి సర్కార్ ను బీజేపీ నిలదీస్తుంటే వారికి మింగుడు పడటం లేదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక, పరిపాలన చేత గాక అల్లర్లు సృష్టించాలని కాంగ్రెస్ ఉద్దేశ్యమా అంటూ ఘాటుగా ప్రశ్నించారు. ప్రశాంతంగా ఉన్న తెలంగాణను ఏం చెయ్యాలని అనుకుంటున్నారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. హైదారాబాద్ లో శాంతి భద్రతలను కాపాడాల్సిన ప్రభుత్వమే అశాంతి చెలరేగేలా దాడులు సంస్కృతికి తెర లేపిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి కవ్వింపు చర్యలు వెంటనే మానుకోవాలని, బీజేపీ తలచుకుంటే కాంగ్రెస్ పార్టీ కనుమరుగు అవుతుందని హెచ్చరించారు. పార్టీ కార్యాలయంపై దాడి చేసిన కాంగ్రెస్ నాయకులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. లేకపోతె బీజేపీ శ్రేణులు చూస్తూ ఊర్కోరనే విషయం సిఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లు గ్రహించి మసలుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బోనాల రాజు బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకల్లో కొల్చారం మండల నాయకులు

మైనంపల్లి హనుమంతరావు జన్మదిన కార్యక్రమంలో కొల్చారం కాంగ్రెస్ మండల నాయకులు మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతన్న జన్మదిన సందర్భంగా బుధవారం కలకల్ బంగారమ్మ ఆలయం దర్శించుకుని అక్కడ వారిని ఘనంగా సన్మానించడం జరిగింది. ప్రచార రథం పై ఉన్న హనుమంతరావు ను నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు సమక్షంలో కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ తరపున వారిని ఘనంగా సన్మానించడం జరిగింది. అమ్మవారి ఆశీస్సులతో మెదక్ ప్రజల ఆశీస్సులతో నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని రాబోవు కాలంలో మెదక్ జిల్లాకు మరింత సేవ చేసి అందరిలో మనసులో హనుమంతరావు ఉండాలని ఆ భగవంతుని కోరుకున్నామన్నారు. మా కొల్చారం మండలపై ప్రత్యేక దృష్టి సారించి మండల అభివృద్ధికి తనవంతు కృషి చేయాలని వారిని తెలిపారు. ఈ కార్యక్రమంలో



నర్సాపూర్ మాజీఎమ్మెల్యే మదన్ రెడ్డి. కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగుల గారి మల్లేశం గౌడ్. మండల కాంగ్రెస్ పార్టీ ట్రెజరర్ చందాపురం మధుసూదన్ రెడ్డి. జిల్లా కాంగ్రెస్ నాయకులు యేళ్ల గారి శ్రీనివాస్ రెడ్డి జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి మారేళ్ళ అనిల్ నర్సాపూర్ మండల బీసీ సెల్ అధ్యక్షులు అశోక్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉగాది బాలల కథల పోటీ కొరకు విద్యార్థుల రచనలకు పోటీలు



తూప్రాన్ మేజర్ న్యూస్ : తెలుగు నూతన సంవత్సరం ఉగాది పర్వదిన సందర్భంగా బాలల్లో సాహిత్య అభిరుచి పెంపొందించి, తద్వారా వారిలో దాగివున్న సృజనాత్మకతను వెలికితీయాలనే ఉదేశ్యం తో మెదక్ జిల్లా లోని ప్రభుత్వ మరియు ప్రయివేటు పాఠశాలల్లో చదువుచున్న విద్యార్థులనుండి కథలను ఆహ్వానిస్తున్నామని అక్షర సేద్యం ఫౌండేషన్ కన్వీనర్ వేల్పుల రాజు, బహుమతుల దాత సంతోష్ మల్టీ స్పెషాలిటీ డెంటల్ క్లినిక్ డాక్టర్ కల్లూరి సంతోష్ కలిసి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రథమ బహుమతి 1000 రూపాయలు, రెండు ద్వితీయ బహుమతులు 750 రూపాయలు చొప్పున, మూడు తృతీయ బహుమతులు 500 రూపాయలు చొప్పున మరియు 250 రూపాయలు చొప్పున 12 ప్రత్యేక బహుమతులు ఉంటాయి. హామీ పత్రంతో పాటు విద్యార్థులు తాము వ్రాసిన కథలను "కన్వీనర్, ఉగాది కథల పోటీ, నిలయం, పోలీసు కాలనీ, శ్రీ చైతన్య స్కూల్ ఎదురుగా, తూప్రాన్ చిరునామా సంప్రదించవలసిన 9701933704 వేల్పుల రాజు గారికి గాని 2025 ఫిబ్రవరి,10వ తేదీలోగా స్వయంగా,రిజిస్టర్ పోస్టు లేదా కొరియర్ ద్వారా పంపగలరు.పూర్తి వివరాలకు 9701933704 సెల్ నంబర్ లో సంప్రదించవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు వెంకటేష్, రాములు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి మొక్కలు పెంచుతున్న వ్యక్తి రిమాండ్




మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూరు మండలంలోని నర్సాయపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ షబ్బీర్ అనే వ్యక్తి తన ఇంటి వద్ద గంజాయి మొక్కలు పెంచుతున్నాడని అందిన సమాచారం మేరకు అతనిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు మద్దూర్ ఎస్సై షేక్ మహబూబ్ తెలిపారు. బుధవారం మద్దూర్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్ ఎస్ షేక్ మహబూబ్ మాట్లాడుతూ మహమ్మద్ షబ్బీర్ అనే వ్యక్తి గత కొంతకాలంగా తన ఇంటి వెనకాల ఉన్న పాడుబడిన స్థలంలో కొన్ని గంజాయి మొక్కలు పెంచుతున్నట్లు తెలిపారు. ఈ విషయంపై పోలీసులకు అందిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ అధికారుల సహకారంతో షబ్బీర్ ఇంటితోపాటు ఇంటి పరిసరాలలో సోదాలు నిర్వహించగా గంజాయి మొక్కలు కనిపించినట్లు తెలిపారు. దీంతో అతనిపై కేసు నమోదు చేసి చేర్యాల సిఐ శ్రీను ఆధ్వర్యంలో విచారణ చేపట్టి నిందితుని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. నిందితుని వద్ద 38 గ్రాముల గంజాయి రెండు గంజాయి మొక్కలు సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ షేక్ మహబూబ్ తెలిపారు. ఈ సమావేశంలో ఏఎస్ఐ నర్ర విజయకుమార్, హెడ్ కానిస్టేబుల్ జనార్ధన్, కానిస్టేబుల్ తదితరులు ఉన్నారు.

## లక్ష్మిమార్ట్ను ప్రారంభించిన ఎస్సై అభిలాష్



కోహెడ మేజర్ న్యూస్ :మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన లక్ష్మిమార్ట్ను బుధవారం ఎస్సై అభిలాష్ రిబ్బరన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కస్టమర్లను ఆకట్టుకునే ధరలలో నిత్యవసర వస్తువులను అందించాలన్నారు. నిజాయితితో కూడిన బిజినెస్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు నాగు అజయ్, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధురాలు మృతి



మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్: దూల్మిట్ట మండలంలోని బైరాన్ పల్లి గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధురాలు జంగిటి లచ్చవ్వ (95) సంవత్సరాలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందింది. 1948లో బైరాన్ పల్లి కేంద్రంగా రజాకార్లకు వ్యతిరేకంగా సాగిన సాయుధ పోరాటంలో జంగిటి లచ్చవ్వ చేసిన పోరాటాన్ని గ్రామస్తులు గుర్తు చేసుకున్నారు. మృతురాలికి ఇరువురు కుమారులు ఇరువురు కుమార్తెలు ఉన్నారు. జంగిటి లచ్చవ్వ మృతి పట్ల వివిధ రాజకీయ పార్టీల నాయకులు గ్రామస్తులు తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## స్నేహితునికి కుటుంబానికి అండగా నిలిచిన తోటి స్నేహితులు

రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 1995-96 ఎస్ఎస్ సి బ్యాచ్ కు చెందిన రాయిలాపూర్ గ్రామవాసి గజం చంద్రం,ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. అతనితో చదువుకున్న తోటి స్నేహితులు బుధవారం చంద్రం కుటుంబ సభ్యులను పరామర్శించి 15 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో తోటి స్నేహితులుకొండేరి ప్రభాకర్,వెంకట్ గౌడ్,బాగులు,బాలయ్య, నర్సింలు,తదితరులు పాల్గొన్నారు.

## నేడు పలు గ్రామాలకు విద్యుత్ అంతారాయం

కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: గురువారం ఉదయము 10:00 నుంచి మద్యాహ్నం 03:00 గంట వరకు 33/11 KV తిమ్మారెడ్డిపల్లి సబ్ స్టేషన్ లో మరమ్మతుల కారణంగా కుకునూర్ పల్లి మండల పరిధిలోని లకుడారం, మాత్ పల్లి, కోనాయిపల్లి గ్రామములలో గల విద్యుత్ వినియోగ దారులకు విద్యుత్ అంతరాయం కలదు. కావున ప్రజలు గమనించి విద్యుత్ శాఖకు సహకరించగలరని మనవి విద్యుత్ శాఖ,సబ్ డివిజన్ తుక్కాపూర్.ప్రకటనలో తెలియజేశారు.

# దివ్యాంగులకు ఉపాధి కల్పించడమే జాబ్ మేళా లక్ష్యం: కలెక్టర్ క్రాంతి వల్లూరు

✦ దివ్యాంగుల జాబ్ మేళా ను ప్రారంభించిన కలెక్టర్



సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి: జిల్లాలోని దివ్యాంగులకు ప్రైవేట్ సెక్టార్ లో ఉద్యోగాలు ఇప్పించి వారికి ఉపాధి కల్పించడం హర్షించదగ్గ విషయమని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి అన్నారు బుధవారం జిల్లాలోని దివ్యాంగుల కు




ఉపాధి కల్పించడం కోసం జిల్లా ఉపాధి కల్పన శాఖ మహిళా శిశు వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ లు సంయుక్తంగా ఏర్పాటు చేసిన జాబ్ మేళాను సంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయం సమావేశ మందిరంలో కలెక్టర్ వల్లూరు క్రాంతి ప్రారంభించారు . .ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. జిల్లాలోని దివ్యాంగులకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం ఉపాధి కల్పనా శాఖ, జిల్లా మహిళా శిశు సంక్షేమ, వయోవృద్ధులు వికలాంగుల సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో సంయుక్తంగా జాబ్ మేళా ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ జాబ్ మేళాలో జిల్లాలోని వివిధ కార్పొరేట్ కంపెనీలు ప్రైవేట్ సెక్టార్ కంపెనీలలో వారి అర్హతల మేరకు ఉద్యోగాలు కల్పించడం కోసం ప్రత్యేకంగా జాబ్ మేళాను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు . ఈ అవకాశాన్ని జిల్లాలోని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దివ్యాంగులు సాధారణ పౌరుల వలె మెరుగైన జీవితం గడపడం కోసం ప్రభుత్వం వివిధ రకాల సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. వాటిని సద్వినియోగం చేసుకొని దివ్యాంగులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. జాబ్ మేళాలు సుమారు 200 ఉద్యోగాలను 32 కంపెనీలు కల్పించడానికి ముందుకు వచ్చాయన్నారు. జాబ్ మేళాకు సుమారు 156 మంది దివ్యాంగులు హాజరయ్యారని, షార్ట్ లిస్ట్ అయిన అభ్యర్థులు 57, ఎనిమిది మంది అభ్యర్థులకు నియామకం పత్రాలు



అందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. సంగారెడ్డి జిల్లాలో సుమారు ఐదువేల వరకు వివిధ రకాల కంపెనీలు ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. వచ్చే నెలలో నిర్వహించే జాబ్ మేళాకు జిల్లాలోని అన్ని కంపెనీలు భాగస్వామ్యం అయ్యేలా చూడనున్నట్లు తద్వారా ఎక్కువమంది దివ్యాంగులకు ఇతర నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. తక్కువ సమయంలో జాబ్ మేళా ఏర్పాటుకు కృషిచేసిన జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి అనిల్ కుమార్జి,ల్లా మహిళా సంక్షేమ అధికారిని లలిత కుమారి లను జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, యూత్ ఫర్ జాబ్స్ మేనేజర్ అశ్విన్ , వివిధ కంపెనిల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ముక్కోటి ఏకాదశికి సర్వం సిద్ధం



సిద్దిపేట:మేజర్ న్యూస్: శుక్రవారం జరిగే ముక్కోటి ఏకాదశి పర్వదిన మహోత్సవానికి అన్ని రకాల ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నామని తెలిపారు శ్రీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ కార్యనిర్వహణాధికారి విశ్వనాథం,ఆలయ అనువంశిక వ్యవస్థాపక ధర్మకర్త,చైర్మన్ రమేష్ విష్ణులు.సిద్దిపేట పట్టణంలోని స్థానిక శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు ఆలయ కార్యనిర్వాహణాధికారి, చైర్మన్ లు.ఈ సందర్భంగా బుధవారం పత్రికా ప్రకటన ద్వారా వారు వివరాలు తెలియజేస్తూ భక్తులకు ఇబ్బందులు కలగకుండా గత సంవత్సరం మాదిరిగానే క్యూలైన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు.అందులో వివిఐపి క్యూ లైన్ లో మంత్రులు, ఎమ్మెల్యే,ఎమ్మెల్సీలు,జడ్జిలు,పోలీస్ కమిషనర్ లు స్వామి వారిని దర్శించుకుంటారని తెలిపారు.వీఐపీ క్యూ లైన్ లో విలేకరులు,అధికారులు, కౌన్సిలర్లు స్వామివారిని దర్శించుకుంటారని చెప్పారు.ఇదే వీఐపి లైన్ లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు స్థానిక ప్రజలకు దర్శనం చేసుకోవడానికి అవకాశం కల్పించారు.భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాలు పోలీసులు,అగ్ని మాపక సిబ్బంది,మున్సిపల్,వైద్యశాఖ,రోడ్లు భవనాల శాఖ విభాగాల అధికారుల సమన్వయంతో భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ సిసి విద్యార్థులు వాలంటీర్లుగా సేవలందిస్తారని తెలిపారు.ఇక స్వామివారికి వేకువజామునే పూజా కార్యక్రమాలు ప్రారంభిస్తారని ఉదయం 4 గంటల నుంచి ముక్కోటి ఏకాదశి వైకుంఠ ద్వార దర్శనం చేసుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.

# మెదక్ జిల్లాలో జాతీయ టి.బి సభ్యుల బృందం పర్యటన

● జిల్లాలో టీ.బి నియంత్రణకు పటిష్ట చర్యలు ● ప్రజారోగ్యంపై వైద్య ఆరోగ్య శాఖ తీసుకున్న చర్యలు హర్షనీయం టీ.బి సభ్యుల బృందం కి తాబు ● అల్లాదుర్గ్ మండలం ముప్పారం గ్రామంలో జరుగుతున్న నిక్షయ్ శిబిర్ను జాతీయ టీ.బి సభ్యుల బృందం పరిశీలన : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి.... అల్లాదుర్గ్ మండలం ముప్పారం గ్రామంలో జరుగుతున్న నిక్షయ్ శిబిర్ను జాతీయ టీ.బి సభ్యుల బృందం సందర్శించారు. గ్రామంలో పర్యటించి ప్రజలను టీ.బి పై అవగాహన నను పరిశీలించారు మెదక్ సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ తో కలిసి జిల్లా కలెక్టర్ గారితో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో టీ.బి



నియంత్రణకు విశేష కృషి చేస్తున్నట్లు, అదేవిధంగా ప్రజా ఆరోగ్యపరిరక్షణ ధ్యేయంగా డెంగ్యూ మలేరియా నివారణకు ఆరోగ్య శాఖ యంత్రాంగం



పగడ్బందీగా చర్యలు తీసుకుంటుందని క్షేత్రస్థాయిలో డెంగ్యూ మలేరియా నివారణకు ఫ్రైడే -డ్రై డే కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నామని పరిసరాల పరిశుభ్రత పై ప్రజలలో అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. అనంతరం జాతీయ టీ.బి సభ్యుల బృందం మెదక్ జిల్లా ఆస్పత్రిలో టీ.బీ నాట్ సెంటర్ ను పరిశీలించారు. జాతీయ టీ.బి బృందంలో డాక్టర్ సంజీవ్ చౌహన్, అభిషేక్, విష్ణు రాజేశ్వరి, జిల్లా టీ.బి అధికారి నవీన్ కుమార్, అల్లాదుర్గ్ వైద్యాధికారిని సారిక తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల చర్యలపై గ్రామస్తుల ఆగ్రహం

## కంటి తుడుపు చర్యగా అధికారుల కూల్చివేతలు




జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం గడ్డపోతారం గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 10 లో చేపడుతున్న అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ అధికారులు రంగంలోకి దిగి చర్యలు చేపట్టారు. గత రెండు రోజుల క్రితం గ్రామస్తులు జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేయగా వెంటనే స్పందించిన తాసిల్దార్ బిక్షపతి ఆదేశాల మేరకు ఆర్ఐ జయప్రకాష్ నారాయణ అక్రమ నిర్మాణాలను జెసిబి సహాయంతో కూల్చివేతలు చేశారు. కాగా అధికారుల చర్యలు నామమాత్రంగానే ఉన్నాయని గ్రామస్తులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మొత్తం ఎనిమిది ఇండ్లు ఉండగా కేవలం మూడింటిని మాత్రమే కూల్చివేతలు చేసి అధికారులు చేతులు దులుపుకున్నారని, అధికారుల చర్యలు అనుమానాలకు తావిస్తున్నాయని ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ భూములను రక్షించాల్సిన అధికారులు కంటి తుడుపు చర్యలు చేపట్టడంపై స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు సరైన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, ఆర్ఐ జయప్రకాష్ నారాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

# 15వ వార్డ్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పరిశీలించిన కౌన్సిలర్ పి.సంతోషా లక్ష్మారెడ్డి

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ 15వ వార్డు లక్ష్మీ నగర్ కాలనీలో నిర్మిస్తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను మున్సిపల్ కౌన్సిలర్ పి.సంతోష లక్ష్మారెడ్డి బుధవారం పరిశీలించారు.నిర్మాణ పనులు చేపడుతున్న తీరును పర్యవేక్షించారు.పనులను నాణ్యతగా చేపట్టి సకాలంలో అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్కు సూచించారు. అనంతరం బస్తి వాసులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి తగు విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.కార్యక్రమంలో కాలనీ వాసులు, కాంట్రాక్టర్ కాలనీ మహిళలు పాల్గొన్నారు.



# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

## రాష్ట్ర ఉప. ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



-విద్యుత్ శాఖల సిఎండిలతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందని ఆయన తెలిపారు అన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటుచేసి 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఇప్పటికే ఇంధన శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖలతో ఒప్పందం కుదిరిన నేపథ్యంలో జిల్లాల వారీగా భూమి సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. మహిళలు ఆర్థిక సాధికారత సాధనతో పాటు ఆర్థికాభివృద్ధికి అవకాశాలు కల్పించాలని తెలిపారు. నూతన విద్యుత్ పాలసీ, ఇంధన, గ్రామీణాభివృద్ధి శాఖల మధ్య గత సంవత్సరం నవంబర్ 19న కుదిరిన ఒప్పందం కుదిరినట్లు తెలిపారు. 5 సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తయారు చేయాలని ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ క్రమంలో మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని అన్నారు. పెద్ద మొత్తంలో మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్న క్రమంలో వారు వివిధ రకాల వ్యాపారాలు చేసుకునేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటుకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. ఈ నెల 20వ తేదీ వరకు కనీసం ప్రతి జిల్లాలో 150 ఎకరాలు గుర్తించి నివేదికలు అందించాలని ఆదేశించారు. విద్యుత్ శాఖ, రెడ్కో ద్వారా త్వరలో టెండర్లు పూర్తి చేసి ఖరారు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో సంఘాలను గుర్తించి నిర్ధారించడం, భూ సేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం వంటి పనులను గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు త్వరితగతిన పూర్తి చేయు విధంగా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఒక మెగావాటు ఉత్పత్తికి నాలుగు ఎకరాల భూమి అవసరం ఉంటుందని, ప్రతి జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 4 వేల ఎకరాలు సేకరించాల్సి ఉందని తెలిపారు. దేవాదాయ, అటవీశాఖ, ఇరిగేషన్ శాఖల పరిధిలోని భూములను గుర్తించాలని సూచించారు. ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు ఇచ్చిన భూములు నిరుపయోగంగా ఉంటే వినియోగించి వారికి ఆర్థిక సహకారం అందించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. అటవీ ప్రాంతాల్లో భూములపై హక్కులు ఏర్పడినప్పటికీ స్తంభాలు వేసి విద్యుత్ లైన్ ల ద్వారా విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసే క్రమంలో అటవీ శాఖ అధికారులతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని అలాంటి భూముల్లో సోలార్ ప్లాంటు ద్వారా బోర్లు వేయడానికి అవకాశం ఉంటుందని అన్నారు. సోలార్ విద్యుత్తు అందుబాటులోకి వస్తే అటవీ ప్రాంతాల్లోని రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పెద్ద ఎత్తున పంటలు సాగు చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో స్మాల్, మైక్రో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు నాలుగు నుంచి ఐదు ఎకరాలు భూమి అవసరం అవుతుందని, చిన్నపాటి ఇండస్ట్రియల్ ఏరియాల ఏర్పాటుకు అధికారులు భూములు సేకరించాలని ఆదేశించారు. దీని ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారాలు నిర్వహణకు అవకాశం లభిస్తుందని తెలిపారు. అటవీ హక్కుల భూముల్లో అవకాడో వంటి పంటలు సాగు చేస్తే గిరిజనులు ఆర్థికంగా బలోపేతం అవుతారని తెలిపారు. రాష్ట్రంలో 6.67 లక్షల ఎకరాలను ఇప్పటివరకు ప్రభుత్వం గిరిజనులకు పంపిణీ చేయగా ఆ భూమ-ుల్లో లాభసాటి పంటల సాగు జరగడంలేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇకనుంచి ఆ భూముల్లో ఉపాధి హామీ, గిరిజన శాఖ, స్వయం సహాయక సంఘాల ద్వారా వచ్చే పథకాలు అన్నిటిని సమన్వయం చేసుకొని ఆర్థికంగా ప్రయోజనం కలిగించే పంటల సాగును ప్రోత్సహించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని గిరిజన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. గిరిజనులకు ఆదాయం తక్కువగా ఉంటుందని, భూమి లభ్యత ఎక్కువగా ఉన్న ఈ నేపథ్యంలో అచ్చంపేట నుంచి ఆదిలాబాద్ వరకు గోదావరి పరివాహక



ప్రాంతంలో భూములపై అధికారులు దృష్టిపెడితే గిరిజనులకు ప్రయోజనం జరుగుతుందని మంత్రి సీతక్క తెలిపారు. హైదరాబాద్ వంటి మహానగరాల్లో భారీ భవంతుల పైన సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చర్యలను పరిశీలించాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో గుట్టలతో విస్తరించిన భూములు అత్యధికంగా ఉన్నాయని, వీటి పైన సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసే ఆలోచన చేయాలని ఇంధన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. వీటి ఏర్పాటు ద్వారా ప్రభుత్వ భూముల పరిరక్షణకు అవకాశం ఉంటుందని వివరించారు. ప్రధానమంత్రి కుసుమ పథకంలో భాగంగా రైతులు రెండు మెగావాట్ల వరకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసుకునే అవకాశం ఏర్పడిందని ఈ దిశగా రైతులను చైతన్యం చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రెడ్కో పోర్టల్ ద్వారా రైతులు సోలార్ పవర్ ఉత్పత్తికి దరఖాస్తులు చేసుకోవాల్సి ఉందని, దీని ద్వారా తక్కువ ధరకు విద్యుత్తు అందుబాటులోకి రావడమే కాకుండా కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తికి, పర్యావరణ పరిరక్షణకు అవకాశం ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. గిరిజనులకు ఆదాయం తక్కువగా ఉంటుంది భూమి లభ్యత ఎక్కువగా ఉంటుంది ఈ నేపథ్యంలో అచ్చంపేట నుంచి ఆదిలాబాద్ వరకు గోదావరి పరివాహక ప్రాంతంలో భూములపై అధికారులు దృష్టిపెడితే గిరిజనులకు ప్రయోజనం జరుగుతుందని మంత్రి సీతక్క తెలిపారు. ఐడిఓసి కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో నర్సాపూర్లో దేవస్థానం భూమి 100 ఎకరాలు గుర్తించినట్లు తెలిపారు. జిల్లాల లక్ష్యాలకు అనుగుణంగా ఇంకో 50 ఎకరాల భూమిని నిర్దేశించిన గడువులోగా పూర్తిస్థాయిలో గుర్తించి ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారుచేసి తద్వారా చర్యలు తీసుకుంటున్నట్లు, జిల్లాలో టోటల్ సబ్ స్టేషన్స్ 75 ఉన్నాయని సర్వే నెంబర్లు వారీగా నివేదికలు అందజేసే విధంగా టీజీఎస్పీడీసీఎల్ అధికారులు సూచించినట్టు చెప్పారు ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో డీఎఫ్ఓ జోజి , డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, గిరిజన సంక్షేమ శాఖ అధికారి శశికళ, టీజీఎస్పీడీసీఎల్ ఎస్ఈ ఏ శంకర్, డి.ఇ చాంద్ షరీఫ్ పాషా, ఎ.డి మోహన్ ,తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల.సుధాకర్ రెడ్డి





నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మనూర్ మండల్ మావినెల్లి గ్రామానికి చెందిన గోదావరి కి సీఎం సహాయనిధి చెక్కును 60,000 అలాగే హుక్రాన్ గ్రామానికి చెందిన సత్తమ్మ కి సీఎం సహాయనిధి 29,500 చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఆదేశానుసారం బుధవారం లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను వారి సోదరులు జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల.సుధాకర్ రెడ్డి అందజేశారు ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ సర్పంచ్ లు మనోహర్ పటేల్ బాస్వరాజ్ సాగర్ జానీ పటేల్ విష్ణువర్ధన్ రెడ్డి సంగారెడ్డి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రస్తుతం కొనసాగుతున్న పంచాయతీరాజ్ శాఖ

## సబ్ డివిజన్ కార్యాలయాన్ని వెంటనే పక్క భవనంలోకి మార్చాలి

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి



కౌడిపల్లి మేజర్ న్యూస్: కౌడిపల్లి మండల కేంద్రంలోని గ్రంథాలయానికి మంజూరైన భవనంలో ప్రస్తుతం కొనసాగుతున్న పంచాయతీరాజ్ శాఖ సబ్ డివిజన్ కార్యాలయాన్ని వెంటనే పక్క భవనంలోకి మార్చాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి అధికారులకు కోరారు. బుధవారం పర్యటనలో భాగంగా కౌడిపల్లి మండల గ్రంథాలయ భవనాన్ని పరిశీలించారు. ప్రస్తుతం కమ్యూనిటీ భవనంలో కొనసాగుతున్న గ్రంథాలయం భవనం శిథిలావస్థ స్థితికి చేరుకోవడంతో గతంలో గ్రంథాలయ శాఖకు మంజూరైన భవనం పంచాయితీ రాజ్ శాఖ అట్టి భవనాన్ని ఇప్పటివరకు కొనసాగిస్తున్నారని, పాత గ్రంథాలయం పాఠకులకు అనువుగా లేకపోవడంతో కొత్త భవనంలోకి మారుస్తున్నామన్నారు. లైబ్రరీలో కొనసాగుతున్న పంచాయతీ రాజ్ భవనాన్ని పక్కనే ఉన్న మరో భవనంలోకి షిఫ్ట్ చేసి లైబ్రరీని కొనసాగించాలన్నారు. పాఠకులకు లైబ్రరీ అందుబాటులో ఉంటే పోటీ పరీక్షలకు సిద్ధమవడానికి అనువుగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ వంశి కృష్ణ, జకిరుద్దీన్, పంచాయతీరాజ్ సిబ్బంది ఉన్నారు.

# గురుకులాల్లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ కోటాలో 60,000 సీట్లకు

## ప్రవేశ పరీక్ష కోసం దరఖాస్తుల ఆహ్వానం : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....గురుకులాల్లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ కోటాలో 5వ తరగతి ప్రవేశాలు, టీజీఎస్డబ్ల్యూఆర్ఈఐఎస్ గౌలిదొడ్డి, అలుగునూరు సీఓఈలలో 9వ తరగతి ప్రవేశాలు, ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో 6 నుంచి 9వ తరగతుల్లో ఖాళీల కొరకు ప్రవేశాలు, టీజీటీడబ్ల్యూఆర్ఈఐఎస్ ఖమ్మం, పరిగి ఎస్ఓఈలలో8వ తరగతి ప్రవేశాలు, టీజీఎస్డబ్ల్యూఆర్ఈఐఎస్ రుక్మాపూర్ సైనిక్ స్కూల్, మల్కాజ్ గిరి ఫైన్ ఆర్ట్స్ పాఠశాలలో 6వ తరగతి ప్రవేశాలకు 2025-26 విద్యా సంవత్సరానికి గాను కామన్ ప్రవేశ పరీక్షకు (ఇంగ్లీషు మీడియం) జిల్లా నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందు కోసం దరఖాస్తులను https://tgcet.cgg.gov.in వెబ్సైట్ ద్వారా ఆన్లైన్ లో మాత్రమే సమర్పించాలన్నారు. అలాగే దరఖాస్తులకు చివరి తేదీ వచ్చే నెల ఫిబ్రవరి 1 అని, ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 23వ తేదిన ఉంటుందని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకొనుటకు కావలసినవి: 1. కులం సర్టిఫికేట్ నెంబరు 2. ఆదాయం సర్టిఫికెట్ నెంబ రు 3. ఆధార్ కార్డు నెంబర్ 4. బర్త్ సర్టిఫికేట్ 5. ఫొటోలు



# ప్రియాంక గాంధీకి బేషరతుగా క్షమాపణ చెప్పాలి



నంగునూర్ మేజర్ న్యూస్: కాంగ్రెస్ నాయకురాలు,ఎంపీ ప్రియాంక గాంధీ పై బిజెపి నేత రమేష్ బీదూరి చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను నంగునూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా మండి పడ్డారు,బుధవారం నంగునూరు మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఎండి ఇమ్రాన్, సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్ లు మాట్లాడుతూ.. బిజెపి నేత రమేష్ బేదూరి చేసిన వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన వ్యాఖ్యలు మహిళ లోకాన్ని అవమానించినట్లేనని, వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అవమానకర వ్యాఖ్యలు వెంటనే వెనకకు తీసుకోవాలని అన్నారు. రాజీవ్ గాంధీ ప్రధాన మంత్రిగా ఎన్నో సేవలు దేశానికిప్రజలకు అందజేశారని, ఇలాంటి గొప్ప కుటుంబంపై విమర్శలు చేయడం సిగ్గు చేటన్నారు. సోనియా గాంధీ కుటుంబాన్ని విమర్శించే నైతిక హక్కు ఎవ్వరికీ లేదని, దేశం కోసం ప్రాణాలర్పించిన కుటుంబసభ్యులపై విమర్శలు చేసిన చూస్తూ ఊరుకోమన్నారు. అత్యధిక మెజారిటీతో ఎంపీ గా గెలిచి, తొలిసారిగా పార్లమెంటులో అడుగు పెట్టిన మహా నేత ప్రియాంక అని అన్నారు, ఈ కార్యక్రమంలో బడే అశోక్, బడుగు సదానందం, సిర్రం.రాజు తదితరులు పాల్గొన్నారు.

# అసంపూర్తిగా ఉన్న కాలువలను త్వరితగతిన పూర్తి చేసి రైతన్నలకు సాగునీరు అందిస్తాం

## కాంగ్రెస్ పార్టీ నియోజవర్గ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి

దుబ్బాకఆర్సీ: సూర్య మేజర్ న్యూస్:నియోజకవర్గంలోని దౌల్తాబాద్ మండల పరిధిలోని సూరంపల్లి దొమ్మాట గ్రామాల మధ్యలో అసంపూర్తిగా ఉన్న కాలువను సందర్శించిన దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కాలువల నిర్మాణ పనులు త్వరితగతి నా పూర్తి చేసి వ్యవసాయానికి సాగు నీరు అందించాలని అధికారులకు సూచించారు. కొత్త ప్రభాకర్ రెడ్డి ఎంపీగా ఎమ్మెల్యేగా ఉండి దుబ్బాక నియోజకవర్గానికి చేసిందేమీ లేదని మండిపడ్డారు. రైతులను తప్పుదోవ పట్టించడం కోసం డ్రామాలు చేస్తున్నాడని పదేండ్లు సోయుంటే కాలువల పనులు పెండింగ్ ఎందుకు ఉన్నాయని ప్రశ్నించారు.
టిఆర్ఎస్ నేతల మాటలు విని ప్రజలు మోసపోవద్దని స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా కొత్త డ్రామా ప్రారంభించారని ఎద్దేవా చేశారు. ఏదిఏమైనా ఇచ్చిన మాట ప్రకారం రైతు సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని త్వరితగతిన కాల్వ పనులు పూర్తిచేసి నియోజకవర్గ ప్రజలకు సాగు నిరు అందిస్తామని హామీ ఇచ్చారు. రైతు నాగిరెడ్డి తనకు రావాల్సిన పరిహారం విషయంలో చట్ట పరమంగా పోరాటం చేస్తే ఆ రైతుకు నాడు అండదండగా నిలిచింది కాంగ్రెస్ పార్టీ అని నేడు ఆ రైతు అంగీకారంతో ఆ రైతు అంగీకారంతో న్యాయపరమైన చిక్కులు తొలగాయని మరో రైతు లింగంతో కూడా మాట్లాడామని త్వరలో జిల్లా ఇంచార్జ్ మంత్రి సమక్షంలో వారి సమస్యను పరిష్కరించి కాల్వపనులు పునరుద్ధరిస్తామని ప్రకటించారు.ఆయన వెంట ఉమ్మడి మండలానికి చెందిన నాయకులు కార్యకర్తలు సూరంపల్లి దొమ్మాట గాజులపల్లి గ్రామాల రైతులు ప్రజలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్ లో బ్రదర్స్ క్రికెట్ ప్రాంగణ ప్రారంభం

## యువతలో క్రికెట్ నైపుణ్యత పెంచేందుకు బ్రదర్స్ క్రికెట్ : తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ జ్యోతి కృష్ణ



తూప్రాన్ మేజర్ న్యూస్ : యువతలో క్రికెట్ నైపుణ్యత పెంచేందుకు తూప్రాన్ లో బ్రదర్స్ క్రికెట్ ప్రాంగణం ను ఏర్పాటు చేయడం స్వాగతిస్తున్నామని తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ జ్యోతి కృష్ణ అన్నారు. తూప్రాన్ మున్సిపల్ పరిధిలో 12వ వార్డు యందు కొత్త మార్కెట్ యార్డ్ ముందు బ్రదర్స్ బాక్స్ క్రికెట్ గ్రౌండ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా తూప్రాన్ మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ ముదిరాజ్ హాజరై రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. కొత్త ఆలోచనతో యువత ను ఆదర్శంగా క్రీడా స్ఫూర్తి పెంపొందించేందుకు ఎంతో అద్భుతంగా దోహదపడుతుందన్నారు. అనంతరం తూప్రాన్ డిఎస్పి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ నేటి యువత కు ఇది ఒక దిక్సూచిగా పోటీతత్వం పెరిగి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. క్రికెట్ క్రీడా మైదాన%శీ% ను తూప్రాన్ లో ప్రారంభోత్సవం చేయడం శుభ పరిణామం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీ పాతూరు గణేష్ రెడ్డి, తూప్రాన్ సీఐ రంగ కృష్ణ, ఎస్.ఐ శివానందం, 12వ వార్డ్ కౌన్సిలర్ శ్రీ జమాల్పూర్ లక్ష్మీబాయి నర్సోజి, నిర్వాహకులు కొక్కొండ కాశిరెడ్డి, ఇస్లాంపూర్ సంతోష్ రెడ్డి, (రాజు), పద్మావతి ఆటోమొబైల్స్ సుదర్శన్ రెడ్డి, కొక్కొండ శ్రీధర్ రెడ్డి, కొక్కొండ శశిభూషణ్ రెడ్డి, కొక్కొండ సతీష్ రెడ్డి, సరాఫ్ సతీష్ చారి, సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ జానకిరామ్, అర్.శివ శంకర్ గౌడ్, గైనిబైటి భాస్కర్ గౌడ్, టి.నాగరాజు, శివ కృష్ణ, పెద్దిగారి నగేష్, జయపల్ రాథోడ్, స్వామి, చెలిమెల రామస్వామి, నవీన్, సందీప్, ఎన్,వెను గోపాల కృష్ణ గౌడ్,సుప్రభాత హెూటల్ ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి కానుకగా గుంతపల్లిలో సరుకుల పంపిణీ

## - పడమటి అనంత్ రెడ్డి సొంత నిధులతో

కొండాపూర్ మేజర్ న్యూస్ : ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అనే పదానికి నిలువెత్తు నిదర్శనం పడమటి అనంత్ రెడ్డి మూడు పదుల వయసులో ఎన్నో సామాజిక కార్యక్రమాలు సేవా కార్యక్రమాలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు గత కొన్ని సంవత్సరాల నుండి నిర్వహిస్తున్నారు. వృద్ధులకు ఆసరాగా చేతి కర్రలతో ప్రారంభించిన ఉచిత సేవా కార్యక్రమం నిర్విరామంగా కొనసాగిస్తున్నారు. కరోనా సమయంలో కూరగాయల పంపిణీ. శానిటైజర్స్. రోగులకు ఆసుపత్రి చికిత్స కోసం ఆర్థిక సహాయం. రైతులకు పశువులు చనిపోతే వారి ఇంటి వద్దకే వెళ్లి వారిని పరామర్శించి ఆర్థికంగా సహాయపడుతున్నాడు. చదువుకునే విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ వర్షాకాలం వస్తే గొడుగులు. మహిళలకు చీరల పంపిణీ ఇలా ఎన్నో సేవా కార్యక్రమాలు. దేవాలయాల నిర్మాణాలకు ఆర్థిక సహాయం అందించడం. పండుగలకు నిత్యవసర సరుకులు ప్రత్యేక కానుకలు. ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక సహాయం చేయడం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గుంతపల్లి గ్రామంలో 440 కుటుంబాలకు గాను 400 కుటుంబాలకు 23 రకాల సరుకులను తానే స్వయంగా వెళ్లి ఇంటింటికి పంపిణీ చేశారు. తన సొంత నిధులతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అనంత్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఎదిగి ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం




రావాలని ప్రజలు కోరుకుంటున్నారు

# రోడ్డు నిర్మాణ పనులను పర్యవేక్షించిన మున్సిపల్ వైస్ చైర్మన్



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న లింకు రోడ్డు నిర్మాణం పనులను బుధవారం రైతులతో కలిసి మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ పర్యవేక్షించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని కాంజిపూర్ రహదారి నుండి డిఎస్పీ కార్యాలయం సమీపం వరకు జరుగుతున్న లింకు రోడ్ల నిర్మాణ పనులను నాణ్యతగా చేపట్టాలని సూచించారు టీ.యూ.ఐ.ఎఫ్.డి.సి నిధుల కింద రూ.20 కోట్లతో మున్సిపాలిటీలో ముమ్మరంగా మురికి కాలువలు సిసి రోడ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు ఖేడ్ మున్సిపాలిటీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి కి లింక్ రోడ్డు నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు పట్టణ ప్రజల తరవున ప్రత్యేక ధన్యవాదాలన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట రైతులు రవి లింగం విట్టల్ తదితరులు పాల్గొన్నారు

# పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే



కల్హేర్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కల్హేర్ మండల్ ఖానాపూర్ కే గ్రామానికి చెందిన నామ వెంకయ్య చిన్న కొడుకు శివకుమార్ బుధవారం హఠాత్తుగా మరణించినందున విషయం తెలుసుకొని వారి స్వగృహనికి వెళ్లి పార్థీవదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి తెలిపిన ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారి వెంట గ్రామస్తులు మాజీ ఉపసర్పంచ్ ప్రభు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పరి మోహన్ మారేపు సాయిలు నామ హన్మంతు ప్రశాంత్ సాగర్ మాసంపల్లి పండరి వెంకట్ సంతోష్ విఠల్ పండరి నింగమయ్య అబెండ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలు



తూప్రాన్:మేజర్ న్యూస్: మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలు రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ మనోహరాబాద్ మాజీ సర్పంచ్ చిట్కుల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నాడు మనోహరబాద్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. బోయిన్పల్లి నుండి తూప్రాన్ వరకు భారీ కటౌట్లతో కాంగ్రెస్ జెండాలతో 3 వాహనాలు మరియు బైక్ ర్యాలీ గా బారీగా బైక్ కార్ లతో ర్యాలీ తీసి స్వాగతం పలికారు.శుభాకాంక్షల నినాదాల మధ్య సభకు చేరుకున్న హనుమంతరావు మొదట కల్లకల్ బంగరమ్మ ఆలయంలో ప్రత్యేక పూజల నిర్వహించారు.అనంతరం మనోహరబాద్ ముత్యాలమ్మ ఆలయంలో పూజలు నిర్వహించారు అనంతరం మనోహరాబాద్ చౌరస్తాలో కేకు కట్ చేసి నాచారం కి బయలుదేరారు.అనంతరం పారిశుద్ధ కార్మికులకు చీరల పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి,సిద్ధిపేట ఇంచార్జి తీగల హరికృష్ణ,మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్,పాక్స్ చైర్మన్ మెట్టు బాలకృష్ణ రెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మనోహరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు మల్లారెడ్డి మండల ఉప సర్పంచ్ల ఫోరం మాజీ జిల్లా మైనార్టీ నాయకులు జావేద్ పాషా తూప్రాన్ మనోహరాబాద్ మేడ్చల్ ప్రాంతాల నుండి భారీ స్థాయిలో నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున రాగా అందరి సమక్షంలో కేకును కట్ చేశారు. అనంతరం మహిపాల్ రెడ్డి కేకు ను హనుమంతరావుకు తినిపించారు కార్యకర్తలు నాయకులు నినాదాలు మధ్య జన్మదిన వేడుకలు భారీగా నిర్వహించారు అనంతరం సఫాయి కార్మికులకు చీరలను పంపిణీ చేయగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు

## విద్యార్థులకు సేవ చేయడం సంతృప్తిగా ఉంది

### - జ్యోతి స్వచ్ఛంద సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంద పాండు

చిన్నకోడూరు,మేజర్ న్యూస్: పేద విద్యార్థులకు సేవ చేయడంలో ఎంతో సంతృప్తి ఉందని జ్యోతి స్వచ్ఛంద సంస్థ సేవా సమితి చైర్మన్ మంద పాండు తెలిపారు.బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు టై, బెల్టు,ఐడి కార్డులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ముందు పాండు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని తెలియజేశారు. కొన్ని సంవత్సరాల నుంచి సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు సేవ చేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా భోజన పథకం, ఉచితంగా దుస్తులు పంపిణీ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నట్టు తెలియచేశారు. నేటి బాలలే రేపటి భావిభారత పౌరులని తెలియజేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్య అలవాటు చేసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకొని సేవా కార్యక్రమాలు చేయాలని సూచించారు. విద్యార్థులకు మరిన్ని సేవా కార్యక్రమాలు తాము అందిస్తామని తెలియజేశారు. ప్రతి విద్యార్థి తప్పకుండా ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువు కోవాలని తెలియజేశారు. ప్రాథమిక పాఠశాల విద్య ప్రతి ఒక్కరి భవిష్యత్తుకు పునాది వంటిదన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతున్నట్లు



తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే బోధన చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ యాదవరెడ్డి, ఎస్సై బాలకృష్ణ, జడ్పిహెచ్ఎస్ హెచ్ఎం లక్ష్మయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి, జ్యోతి సేవా సమితి ట్రేజరర్ వనజ, సంతోష, రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఒబిసి మండల అధ్యక్షులు చిరంజీవి యాదవ్, ప్రధాన కార్యదర్శి కరుణాకర్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై అభిలాష్



కోహెడ మేజర్ న్యూస్ :అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి వ్యక్తిగత వివరాలను అడిగితే చెప్పవద్దని, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్సై పుల్ల అభిలాష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ ప్రాంగణంలో గ్రామస్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులు బ్యాంక్ నుండి కాల్ చేస్తున్నామని మాయమాటలు చెబితే నమ్మి క్రిడిట్ కార్డు, డెబిట్ కార్డు వివరాలను తెలపవద్దని సూచించారు. ప్రమాదవశాత్తు సైబర్ మోసానికి గురైనట్లయితే మొదటి గంటను గోల్డెన్ అవర్ అంటారని, మోసం జరిగిన గంటలో పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 నంబర్కు కాల్ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్లు నరేష్,రాజు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## పోటాపోటీగా సాగుతున్న సీఎం రేవంత్ రెడ్డి క్రికెట్ కప్ పోటీలు

సిద్దిపేట:మేజర్ న్యూస్: సిద్దిపేట జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రొఫెసర్ జయశంకర్ మినీ స్టేడియంలో గడ్డం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సిఎం రేవంత్ రెడ్డి క్రికెట్ కప్ టోర్నమెంట్ విజయవంతంగా కొనసాగుతుంది.ఈ క్రీడా పోటీల్లో భాగంగా బుధవారం జరిగిన క్రికెట్ క్రీడా పోటీల ఫలితాల వివరాలు తెలియజేశారు నిర్వాహకులు. నారాయణరావుపేట్ ఏ VSరావురూకుల జట్లు తలపడగా మొదటగా బ్యాటింగ్ చేసిన నారాయణరావుపేట్ జట్టు 10 ఓవర్లలో 133/3 పరుగులు చేసింది.తర్వాత బ్యాటింగ్ చేసిన రావురూకుల 10 ఓవర్లలో 50/6 పరుగులకే పరిమితం అవగా నారాయణరావుపేట్ 83 పరుగుల తేడాతో గెలుపొందగా ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ భాస్కర్ ను వరించింది.రెండవ మ్యాచ్:-జెపి తాండా VSఎం.ఎస్.డి మిట్టపల్లి జట్ల మధ్య జరుగగా మొదటగా బ్యాటింగ్ చేసిన జేపీ తాండా 9.5 ఓవర్లలో 49/10 పరుగులు చేసింది.లక్ష్య చేదనలో బ్యాటింగ్ చేసిన ఎం.ఎస్.డి మిట్టపల్లి 3 ఓవర్లలోనే 53/0 పరుగులు చేసి విజయం సాధించింది.ఎం.ఎస్ డి మిట్టపల్లి 10 వికెట్ల తేడాతో గెలవగా ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ నరేష్ అందుకున్నారు.మూడవ మ్యాచ్:-విఠలాపూర్ VS గట్ల మల్యాల జట్ల మధ్య జరుగగా మొదటగా బ్యాటింగ్ చేసిన విఠలాపూర్ 10 ఓవర్లలో 113/8 పరుగులు చేసింది.తర్వాత బ్యాటింగ్ చేసిన గట్ల మల్యాల 10 ఓవర్లలో 100/2 పరుగులకే పరిమితం అయింది.విఠలాపూర్ 13 పరుగుల తేడాతో గెలిచింది.ఇందులో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ పుచ్చకాయల శ్రీనివాస్ రెడ్డి దక్కించుకున్నాడు.నాలుగవ మ్యాచ్:-మిత్ర టీం VS



ఎం.ఆర్.ఎఫ్ టీం జట్ల మధ్య జరుగగా మొదటగా బ్యాటింగ్ చేసిన మిత్ర టీం 8.3 ఓవర్లలో పది వికెట్లు కోల్పోయి 54 పరుగులు చేసింది.తర్వాత బ్యాటింగ్ చేసిన ఎంఆర్ఎఫ్ టీం కేవలం 5.3 ఓవర్లలోనే 55/3 పరుగులు చేసి ఎంఆర్ఎఫ్ టీం 7 వికెట్ల తేడాతో గెలిచింది.ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ ప్రవీణ్ రాజ్ దక్కించుకున్నాడు.గెలుపొందిన జట్లకు,మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గ్రహీతలకు తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర మెంబెర్ మైలారం బాలరాజు చేతులమీదుగా బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు చెంది రెడ్డి నరేందర్ రెడ్డి,నవీన్,శివకుమార్ రెడ్డి,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు రక్త పరీక్షలు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రమైన రాయికోడ్ లో గల తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతి మరియు ఏడవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు స్థానిక ప్రభుత్వ వైద్యులు రక్త పరీక్షలు చేయడం జరిగింది.శరీరంలో హెమో గ్లోబిన్ శాతం తక్కువగా ఉన్న పిల్లలకు చెక్ అప్ చేసి వారికి తగిన మందులు ఇవ్వడం జరిగింది. ఈయొక్క కార్యక్రమంలో స్థానిక వైద్యులు మరియు నర్సులు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి సెంట్రల్ జైలు కంది నందు జిల్లా న్యాయ సేవ్షాధికార సంస్థ కార్యదర్శి సందర్శన

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సుచనలతో జిల్లా న్యాయ సేవ్షాధికార సంస్థ కార్యదర్య బి.రమేష్ సెంట్రల్ జైలు కంది నందు తనిఖీ నిర్వహించడం జరిగింది.ఈ తనిఖీ నందు న్యాయమూర్తి సెంట్రల్ జైలు నందు ఉన్న బెరక్లూ, గదులు, వంట గది, మరియు బాత్రూంలు జైలు ఆవరణ మొత్తం తిరిగి పరిశీలించి ఖైదీలను జైలులో ఉన్న సదుపాయాలను, భోజనం గూర్చి అడిగి తెలుసుకున్నారు అన్ని ఖైదీలు బెరక్లూ క్షున్నంగా పరిశీలించి వారికీ కావాల్సిన అవసరాలు, సదు-పాయాలు అన్ని అందించేలా చూడాలని జైలు సూపరింటెండెంట్ కి తెలియజేసారు. మరియు వారికీ ఖైదీలతో వారికీ సమయానికి బైల్స్, ములాఖత్ అందుతున్నాయ, కేసులు పరిష్కరించేందుకు న్యాయ సేవలు పొందేందుకు ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని ఖైదీలకు తెలియపరిచారు.మరియు ఖైదీలకు పెడుతున్న భోజనం రుచి చూడడం



జరిగినది ఖైదీల కోసం వన్డే కూరగాయలు, బియ్యం, ఉన్న రూమ్ ని కూడా తనిఖీ చేయడం జరిగింది. జైల్లో ఉన్న లీగల్ ఎయిడ్ క్లినిక్ కూడా పరిశీలించడం జరిగింది.ఈ తనిఖీ నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.రమేష్ , జైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### డిజిటల్ అరెస్ట్ అనేది ఉండనే ఉండదు - సిద్దిపేట టూ టౌన్ సిఐ ఉపేందర్



సిద్దిపేట:మేజర్ న్యూస్: సైబర్ జాగృక్త దివస్ లో భాగంగా బుధవారం సిద్దిపేట పట్టణంలోని స్థానిక శుభోదయ స్కూల్లోని విద్యార్థినీ, విద్యార్థులకు డిజిటల్ మోసాలు,అరెస్టులపై అవగాహన కల్పించారు సిద్దిపేట టూ టౌన్ సిఐ ఉపేందర్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైబర్ నెరగాళ్ళు గుర్తుతెలియని నెంబర్ ల నుండి మనకు ఫోన్ కాల్స్ చేసి మనల్ని బెదిరింపులకు,భయభ్రాంతులకు గురి చేస్తూ మీ మీ ఆధార్ కార్డ్,మీ ఫోన్ నెంబర్,బ్యాంక్ అకౌంట్ నెంబర్,మనీ లాండరింగ్,డ్రగ్ ట్రాఫికింగ్,సైబర్ నేరాలలో ఉపయోగించారని బెదిరింపులకు దిగుతారని తెలిపారు.అలాగే వాట్సప్ లో కానీ స్కైప్ ద్వారా గాని వీడియో కాల్స్ చేసి నేరగాళ్లు ప్రభుత్వ అధికారుల యూనీఫామ్ లు ధరించి నకిలీ ఎఫ్ఐఆర్ నెంబర్ లు,నకిలీ అరెస్ట్ వారెంట్ లు,నకిలీ కోర్టు ఆర్డర్ లు చూపించి మనల్ని డిజిటల్ అరెస్ట్ చేస్తామని భయపెట్టి అమాయకుల బ్యాంక్ అకౌంట్లలో నుండి నేరగాళ్లు తమ అకౌంట్లలోకి డబ్బులు బదిలీ చేయించుకుంటారని చెప్పారు.అసలు డిజిటల్ అరెస్ట్ అనేది ఉండనే ఉండదని ప్రజలకు ఎవరికైనా ఇటువంటి అనుభవాలు ఎదురైనప్పుడు భయభ్రాంతులకు గురి కావద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం,టూ టౌన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వనభోజనాలకు వెళ్లిన ప్రాథమిక పాఠశాల విద్యార్థులు

రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులతో కలిసి గ్రామంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద వనభోజనాలకి వెళ్ళామని పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు అరుణ అన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రమశిక్షణ ముఖ్యమన్నారు. అలాగే పురాతన కాలంలో పెద్దలు వనభోజనాలకు వెళ్లే వారిని అట్టి విశిష్టత తెలిపేందుకు విద్యార్థులను వనభోజనాలకు తీసుకెళ్లామన్నారు. ఎల్లమ్మ ఆలయం వద్ద మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులు సంతోషంగా వారి ఆనందాన్నివ్యక్తపరిచారన్నారుఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజేందర్, శ్రీనివాస్,శ్రీకాంత్ గౌడ్,ప్రమీల, శ్రీలత, ఇంతియాజ్ భాను, బాల్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

● స్వయం సహాయక సంఘాల ద్వారా 1000 మెగావాట్ల ఉత్పత్తి ● త్వరలో టెండర్లు ఖరారు చేస్తాం ● కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ● ఎస్.హెచ్.జీల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు ప్రగతిపై సమీక్ష

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి : మహిళా సాధికారతే ధ్యేయంగా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయాలతో ముందుకెళ్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్లు నెలకొల్పి వేయి మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయాలనే లక్ష్యంతో ఇప్పటికే



ఇంధన శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య పరస్పర ఒప్పందం



ఖరారయ్యిందని తెలిపారు. ఈ నేపథ్యంలో బుధవారం ప్రజాభవనం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, ట్రాన్స్కో సీఎండి కృష్ణ భాస్కర్ తదితరులతో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, కొండ సురేఖ లు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయా జిల్లాల కలెక్టర్లతో సోలార్ ప్లాంట్ల ఏర్పాటు ప్రక్రియపై ప్రగతిని సమీక్షించారు. ఐదు సంవత్సరాల వ్యవధిలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం సంకల్పించిందని, ఈ దిశగా మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నామని గుర్తు చేశారు. ఈ ఆర్థిక చేయూతను మహిళా సంఘాలు సద్వినియోగం చేసుకుంటూ సమర్ధవంతమైన వ్యాపార లావాదేవీలతో ఆర్థిక పరిపుష్టి సాధించేలా అధికారులు తోడ్పాటును అందించాలని సూచించారు.మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు కోసం వారికి అందుబాటులో ఉన్న స్థలాన్ని, ప్రభుత్వ భూములను గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు కోసం బ్యాంకుల ద్వారా మహిళా సంఘాలకు ఆర్థిక సహాయం ఇప్పించేలా చొరవ చూపాలన్నారు. మహిళా సంఘాల భూముల్లో ప్లాంట్ల ఏర్పాటుకు విద్యుత్ శాఖ రెడ్ కో ద్వారా టెండర్లు ఆహ్వానించిందని, త్వరలోనే వాటిని ఖరారు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో ఆసక్తి, అర్హత కలిగిన మహిళా సంఘాలను గుర్తించి, భూసేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం అందించే ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్లకు సూచించారు. సోలార్ ప్లాంట్ల ద్వారా ఒక మెగావాటు విద్యుత్ ఉత్పత్తికి నాలుగు ఎకరాల స్థలం అవసరం అవుతుందని, ఈ లెక్కన ప్రతి జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు నాలుగు వేల ఎకరాలు సేకరించాల్సి ఉంటుందని



అన్నారు. దేవాదాయ, ఇరిగేషన్ శాఖల పరిధిలోని భూములను గుర్తించాలని, ఆర్.ఓ.ఎఫ్.ఆర్ కింద గిరిజనులకు అందించిన భూములను సైతం అభివృద్ధి చేసుకునేందుకు వెసులుబాటు లభించిందని అన్నారు. గిరిజనులకు అందించిన భూముల్లో సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తే ఎవరికి ఇబ్బంది ఉండదని డిప్యూటీ సీఎం అభిప్రాయపడ్డారు. తద్వారా సోలార్ విద్యుత్తు అందుబాటులోకి వస్తే అటవీ ప్రాంతాల్లోని రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పెద్ద ఎత్తున పంటలు సాగు చేసుకునే అవకాశం ఏర్పడుతుందని, గిరిజనులు ఆత్మగౌరవంతో బతికే అవకాశం కల్పించినట్లవుతుందని అన్నారు.ప్రధానమంత్రి పీ.ఎం కుసుమ్ పథకంలో భాగంగా రైతులు రెండు మెగావాట్ల వరకు సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసుకునే అవకాశం ఉన్నందున, ఈ దిశగా రైతులను చైతన్యం చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. తెలంగాణ రెడ్ కో పోర్టల్ ద్వారా రైతులు సోలార్ విద్యుత్ ఉత్పత్తి కోసం దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ దిశగా రైతులను ప్రోత్సహిస్తే తక్కువ ధరకు విద్యుత్తు అందుబాటులోకి రావడమే కాకుండా కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తికి ఆస్కారం ఉంటుందన్నారు.అలాగే, ప్రతి నియోజకవర్గంలో సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు నాలుగు నుంచి ఐదు ఎకరాలు భూమి అవసరం అవుతుందని, ఈ మేరకు మినీ ఇండస్ట్రియల్ ఏరియాల ఏర్పాటు కోసం స్థల సేకరణపై దృష్టి సారించాలని డిప్యూటీ సీఎం కలెక్టర్లకు సూచించారు. దీని ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారం చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. అటవీ హక్కుల ద్వారా లభించిన భూముల్లో అవకాడో వంటి పంటలు సాగు చేస్తే అటవీ సంపద పెరగడంతో పాటు గిరిజనులు ఆర్థికంగా బలోపేతం అవుతారని అన్నారు. రాష్ట్రంలో 6.67 లక్షల ఎకరాలను ఇప్పటివరకు ప్రభుత్వం గిరిజనులకు పంపిణీ చేయగా, ఆ భూముల్లో లాభసాటి పంటల సాగు జరిగేలా ఉపాధి హామీ, గిరిజన శాఖ, స్వయం సహాయక సంఘాల ద్వారా వచ్చే పథకాలు అన్నిటిని సమన్వయం చేసుకొని సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని గిరిజన సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. గిరిజనులకు ఆదాయం తక్కువగా ఉంటుందని, భూమి లభ్యత ఎక్కువగా ఉంటుందని మంత్రి సీతక్క అన్నారు. ఈ నేపథ్యంలో అచ్చంపేట నుంచి ఆదిలాబాద్ వరకు గోదావరి పరీవాహక ప్రాంతంలోని భూములపై అధికారులు దృష్టిపెడితే గిరిజనులకు ప్రయోజనం జరుగుతుందని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్సులో కలెక్టర్ క్రాంతి వల్లూరు, డీఆర్డీఓ జ్యోతి, జిల్లా సాంఘీక సంక్షేమాధికారి అఖిలేష్ రెడ్డి , సంబంధిత శాఖల అధికారులు సంగారెడ్డి నుండి పాల్గొన్నారు.

# నూతన రిజర్వాయర్లతో ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

- జలమండలి అధికారులతో సమీక్ష సమావేశం
- జనవరి 20వ తేదీ లోపు నూతన రిజర్వాయర్ల ద్వారా నీటి పంపిణీ ప్రారంభం..
- శరవేగంగా పెండింగ్ పనులు పూర్తి చేయండి..
- వచ్చే వేసవికి అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేయండి..
- తెల్లాపూర్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పరిధిలో నీటి ఎద్దడి నివారణకు ప్రణాళిక



పటాన్ చెరు మేజర్ న్యూస్...ఈనెల 20వ తేదీ లోపు బొల్లారం, అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో నిర్మించిన నూతన రిజర్వాయర్ల ద్వారా మంచినీటి సరఫరా ప్రారంభించినట్లు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో.. జలమండలి అధికారులు, మున్సిపల్ చైర్మన్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పటాన్ చెరు నియోజకవర్గంలోని ఓఆర్ఆర్ పరిధిలోగల మున్సిపాలిటీలలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నూతన రిజర్వాయర్లు నిర్మించడంతోపాటు పైప్ లైన్లు వేయడం జరుగుతుందని తెలిపారు. ప్రధానంగా బొల్లారం మున్సిపల్ పరిధిలో రెండు మిలియన్ లీటర్ల సామర్థ్యం గల రెండు రిజర్వాయర్లు, పంప్ హౌస్ పనులు పూర్తయ్యాయని, త్వరలో మంచినీటి సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని పటేల్ గూడ, లాలాబావి కాలనీ, బంధం కొమ్ము లలో మూడు రిజర్వాయర్లు పూర్తయ్యాయని.. 20వ తేదీ లోపు మంచినీటి సరఫరా ప్రారంభిస్తామని తెలిపారు. బొల్లారం పారిశ్రామికవాడలో మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపెట్టడం జరిగిందని తెలిపారు. ఓ ఆర్ ఆర్ అవతల బొల్లారం మున్సిపల్ పరిధిలోని నూతన గృహాలకు, అపార్ట్మెంట్లకు సైతం మంచినీరు అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని తెలిపారు. అమీన్పూర్, తెల్లాపూర్, బొల్లారం మున్సిపల్ పరిధిలో అసంపూర్తి పనులు పూర్తి చేసేందుకు మున్సిపాలిటీల నుండి ఐదు కోట్ల 40 లక్షల రూపాయలు కేటాయిస్తున్నట్లు తెలిపారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో కొల్లూరు, ఉస్మాన్ నగర్ లలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో ఇప్పటికే 15,000 మంది లబ్ధిదారులు నివసిస్తున్నారని, ఇందుకు అనుగుణంగా సమస్యలు లేకుండా మంచినీటిని అందించాలని అధికారులను ఆదేశించారు. నూతన రిజర్వాయర్ల ఏర్పాటుకు స్థలాలను ఎంపిక చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. రాబోయే వేసవిలో మంచినీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. నీటి ఎద్దడి పేరుతో ప్రజల నుండి ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో జలమండలి డైరెక్టర్ ఆఫ్ ప్రాజెక్ట్స్ శ్రీధర్, అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, తెల్లాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, జలమండలి జనరల్ మేనేజర్ సుబ్బారాయుడు, తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి, డీజీఎంలు చంద్రశేఖర్, శివ, సోమిరెడ్డి, బాల్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, కౌన్సిలర్లు మహదేవరెడ్డి, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంగారెడ్డిలో టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలోనీ రైతులకు రైతు భరోసా 12 వేల రూపాయలు 26 తేదీ నుండి పథకాన్ని ప్రారంబిస్తున్న సందర్బంగా స్థానిక ఐబీలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శులు తోపాజి అనంతకిషన్, ఆంజనేయులు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కూన సంతోష్, మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మిరవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రఘు గౌడ్, సీడీసీ చైర్మన్ రాంరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ఎల్లకొండ ప్రభు, మంజీరా రైతు సంఘం అధ్యక్షులు పృధ్విరాజ్, మార్కెట్ కమిటీ చైర్మన్లు రాంచందర్ నాయక్, కుమార్ కాంగ్రెస్ నాయకులు మోతిలాల్,సిద్దన్న, కిరణ్ గౌడ్, ప్రవీణ్ కుమార్, బలరాం, సందీప్ రెడ్డి అమీర్ బేగ్, ఆరిఫ్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ద్వారా వ్యవసాయ వ్యవసాయ అనుబంధ

### రుణాలకు పెద్దపీట వేయాలి : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

## కలెక్టర్ అధ్యక్షతన ఉమ్మడి మెదక్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సాంకేతిక కమిటీ సమావేశం



సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి:- జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ద్వారా వ్యవసాయ వ్యవసాయ అనుబంధ రంగాల రైతులకు విరివిగా అందజేయాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఉమ్మడి మెదక్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సాంకేతిక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సమావేశంలో మాట్లాడారు. ది డిస్ట్రిక్ట్ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ లిమిటెడ్. ఉమ్మడి మెదక్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో 2025-26 సంవత్సరానికి పంట రుణాల జారీకి వివిధ వ్యవసాయ ఉద్యాన పంటలకు వాస్తవిక స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ఫిక్స్ చేయడం , రికవరీ కి గడువు తేదీని ఖరారు చేయడం తదితరు అంశాలను సమావేశంలో చర్చించారు. 2025-26 సంవత్సరానికి డెయిరీ, షీప్ పోల్ట్రీ రుణాల జారీకి వివిధ డెయిరీ, గొర్రెలు , పౌల్ట్రీ యూనిట్లకు ఫైనాన్స్ రికవరీకి గడువు తేదీని సమావేశంలో నిర్ణయించారు. సహకార బ్యాంకులు నూతన రుణాలు అందజేయాలని కమర్షియల్ బ్యాంకులతో పోటీపడి రైతులకు సేవలు అందించాలని కలెక్టర్ ఈ సందర్భంగా బ్యాంకు అధికారులకు విజ్ఞప్తి చేశారు. రైతుల నుండి రుణాలు ఇవ్వడంతో పాటు డిపాజిట్ల సేకరణ కూడా జరపాలన్నారు సహకార బ్యాంకుల ద్వారా రైతులకు గృహ నిర్మాణ రుణాలు ,లాంటి వినూత్న పథకాలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సీఈవో శ్రీనివాస్ ,ఎల్డిఎం గోపాల్ రెడ్డి , బ్యాంకు అధికారులు , సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.